# ఉక్రెయిన్ లో ఎన్నికల నిర్వహణ ను స్వాగతించిన భారత్

మే 30, 2014

ఉక్రెయిన్ లో విజయవంతముగా జరిగిన ఎన్నికల ను భారత్ స్వాగతించినది మరియు ఉక్రెయిన్ ప్రభుత్వమునకు, అక్కడి స్నేహ పూర్వకమైన ప్రజలకు మరియు ఈ ఎన్నికలలో విజయము సాధించిన రాష్ట్రపతి-ఎలెక్ట్ శ్రీ పెట్రో పోరోశెంకో కు శుభాకాంక్షలు అందించినది.

ప్రజల ప్రజాస్వామ్య కోరికలు వ్యక్త పరచటములో వున్న శక్తిని భారత్ గట్టిగా నమ్ముతుంది. ప్రపంచములో అతి పెద్దగా ప్రజాస్వామ్య దేశముగా, ఓ ఖచ్చితమైన తీర్పుతో కొత్త ప్రభుత్వమును ప్రజలు ఎన్నుకొన్న శక్తివంతమైన ఎన్నికలను ఈ మధ్యే భారత్ చూసింది. ఇటీవలి హింసాత్మక ఘటనల తరువాత, ఈ నిస్సందేహమైన తీర్పు ఉక్రెయిన్ లో కోలుకొనే విధమైన ఫలితాన్ని ఇస్తుందని ఆశిస్తున్నాము. ఉక్రెయిన్ లో మరియు ఆ ప్రాంతములో శాంతిని మరియు స్థిరత్వము పునరుద్ధరించి మరియు ప్రస్తుత సంక్షోభమునకు శాంతియుత పరిష్కారము కై ఉక్రెయిన్ ప్రజల యొక్క అన్నీ వర్గాలు చర్చలలో పాల్గొనేందుకు, రిపబ్లిక్ ఆఫ్ ఉక్రెయిన్ కు ఐదవ రాష్ట్రపతి గా పోరోశెంకో యొక్క ఎన్నిక, దారి తీస్తుందని భారత్ ఆశ పడుతుంది.

స్నేహముతో మరియు మంచి భావములతో ముడిపడిన భారత్ మరియు ఉక్రెయిన్ బంధాలు ఇటీవలి సంవత్సరములలో మరింత గట్టి పడినవి. ఉక్రెయిన్ తో వున్న ఈ సమగ్రమైన భాగస్వామ్యము మరింత గట్టి పరచేందుకు భారత్ ఎదురు చూస్తున్నది.

న్యూ ఢిల్లీ
మే 30, 2014